క్లుప్తంగా

దేవయ్యకు అభినందనలు



దేవయ్యను అభినందిస్తున్న మంత్రి

భానుపురి : దళితుల హక్కులు, అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడి దళిత రత్న అవార్డు పొందిన చివ్వెంల మండలం కుడకుడ గ్రామానికి చెందిన మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్యను శనివారం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హసేన్, టీఆర్‌ఎస్ యువజన సంఘం జిల్లా నాయకుడు గుండెపనేని కిరణ్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, మాల మహానాడు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరసయ్య, మాల మహానాడు సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నామా వేణు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి

నాగారం : పేరబోయినగూడెం బీఆర్‌ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొడ్డి కిరణ్ అనారోగ్యంతో బాధ పడుతుండటంతో స్థానిక కాంగ్రెస్ నాయకుడు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి విషయం తెలియజేశారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధితుడి వైద్యఖర్చులకు శనివారం రూ.60,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఈదుల రమేష్‌చంద్ర, జాజుల వీరయ్య, గండమల్ల లక్ష్మయ్య, చింతల యాకమల్లు, గండమల్ల లావణ్య, కార్తీక్, మద్దూరి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బ్రాంచ్ పోస్టుమాస్టర్‌కు సన్మానం



పోస్టు మాస్టర్‌ను సత్కరిస్తున్న పోస్టల్ డిపార్ట్‌మెంట్ అధికారులు

చివ్వెంల : మహిళా సమ్మాన్ సేవింగ్స్ పోస్టల్ ఖాతాలో మహిళలను అత్యధికంగా 118 మందిని చేర్పించిన మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ బీపీఎంను పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో సత్కరించారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట తపాలా శాఖ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ పోస్టు మాస్టర్ ధరావతు వీరన్న, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్ కలకొండ కరుణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పబ్బు సైదులు గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అడ్వకేట్ యుగేంధర్‌పై దాడి అమానుషం

నూతనకల్ : అడ్వకేట్ యుగేంధర్‌పై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడం అమానుషమని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ పాల్పడుతున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తున్న యుగేంధర్ చర్యలను జీర్ణించుకోలేని బీఆర్‌ఎస్ నాయకులు దాడులకు పాల్పడ్డారని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, రవి, రామచంద్రు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

సూర్యాపేట : మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పరంకుశరావు, సూపరింటెండెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

పెన్‌పహాడ్ : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం నిర్వాహకులను కోరారు. శనివారం ధర్మాపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంటాలను త్వరితగతిన నిర్వహించి ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, వ్యవసాయ అధికారి కృష్ణసందీప్, సర్పంచ్ నెమ్మాది నగేష్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌ఐ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



ధర్మాపురంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ భిక్షం, తదితరులు

పనులు చేసినా బిల్లులు రావాయే

- పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సకాలంలో అందని బిల్లులు
- ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల విడుదలలో తీవ్ర జాప్యం
- జాజిరెడ్డిగూడెం మండలంలో రూ.కోటికి పైగానే పెండింగ్



అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మనఊరు - మనబడిలో నిర్మించిన డైనింగ్‌హాల్



రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో మనఊరు-మనబడిలో చేపట్టిన నిర్మాణాలు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మనఊరు–మనబడి కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే పథకం ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మనఊరు–మనబడి, కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఇచ్చే నిధులతో కలిపి పనులను చేపడుతున్నారు. కానీ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు సకాలంలో రాక పనులు చేసిన సర్పంచ్‌లు, పాఠశాల యాజమాన్య కమిటీలు ఇబ్బందులు పడుతున్నాయి. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల కోసం కాంట్రాక్టర్‌లు నెలల తరబడి తిరుగుతూ అవస్థల పాలవుతున్నారు. లక్షలకు లక్షలు అప్పులు తెచ్చి పనులు చేస్తే బిల్లులు సకాలంలో రాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో ఇలా..

మనఊరు–మనబడి ద్వారా జాజిరెడ్డిగూడెం మండలానికి మొదటి విడతలో 11 పాఠశాలల అభివృద్ధికి సుమారు రూ.9కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆయా గ్రామాల పాఠశాల్లో పనులు చేపట్టారు. రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో మనఊరు–మనబడి పనులు పూర్తి కాగా, అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో 90శాతం మేర పనులు జరిగాయి. అలాగే జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో పనులు చివరి దశకు చేరాయి. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్, తిమ్మాపురం, పర్సాయపల్లి, కాసర్లపహాడ్ పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయి. కాగా ఈ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మన ఊరు–మనబడికి వచ్చే నిధులు పూర్తిస్థాయిలో రాగా ఇదే పథకానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుంచి వచ్చే నిధులలో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులు సుమారు రూ.5కోట్ల వరకు ఇప్పటికే చెల్లించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సుమారు రూ.కోటి వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు బిల్లుల కోసం నిత్యం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దీంతో పనులకు కొంత వరకు ఆటంకం జరుగుతుంది. వెంటనే బిల్లులను చెల్లించాలని మనఊరు–మనబడి కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

రూ.15లక్షల వరకు బిల్లులు ఆగాయి



రామన్నగూడెం పాఠశాలలో మనఊరు–మనబడి ద్వారా మంజూరైన పనులను చేపట్టి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈ పాఠశాలను తీర్చిదిద్దాం. కానీ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రావాల్సిన రూ.15లక్షల వరకు బిల్లులు ఆగిపోయాయి. అప్పులు తెచ్చి చేపట్టిన పనులకు బిల్లులు రాక వడ్డీలు పెరిగిపోతున్నాయి. వెంటనే ఈ బిల్లులను విడుదల చేయాలి.

– ముడావత్ ప్రవంతి, వార్డు సభ్యురాలు, రామన్నగూడెం

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రావాల్సి ఉంది



జాజిరెడ్డిగూడెం మండలానికి సంబంధించి మన ఊరు–మనబడి ద్వారా జరిగిన పనుల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రావాల్సిన రూ.కోటి వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పనులకు ఎంబీలు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. ఈ బిల్లులు రావడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. పాఠశాలలు తెరిచేనాటికి పూర్తి చేసే లక్ష్యంగా పనులు చేపడుతున్నాం.

– గుర్రం కొండయ్య, పీఆర్ డీఈఈ

గుంటకండ్ల సావిత్రమ్మకు ఘన నివాళి



నాగారంలో గుంటకండ్ల సావిత్రమ్మ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నాగారం : మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాతృమూర్తి గుంటకండ్ల సావిత్రమ్మ 8వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని మంత్రి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి సావిత్రమ్మ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే సావిత్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి, వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, గుంటకండ్ల సునీత, వేమన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాటలను వక్రీకరించారు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దళిత బంధు పథకంపై మాట్లాడిన మాటలను ప్రతిపక్ష పార్టీల నాయకులు వక్రీకరిస్తున్నారని బీఆర్ఎస్ యూత్, జిల్లా నాయకుడు కందుకూరి ప్రవీణ్, 13వ వార్డు కౌన్సిలర్ పత్తెపురం సరిత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము ఎల్లయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు కందుకూరి బాబు అన్నారు. తిరుమలగిరిలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కృషి వల్ల తిరుమలగిరి మండలాన్ని దళిత బంధు పథకంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు అసత్య వ్యాఖ్యలు పలుకుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎర్ర శ్రీను, కొమ్ము భిక్షం, సోమేశ్వర్, రమేష్, జగన్, త్రిషా, గణేష్, నాగరాజు, రంజిత్, యాకయ్య, రవి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు క్షమాపణ చెప్పాలి



మద్దిరాలలో మాట్లాడుతున్న నాయకులు

మద్దిరాల : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరశురాములు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దళితులను అవమానపరిచేలా మాట్లాడటం బాధకరమని అన్నారు. ఈ విషయంపై ప్రశ్నించిన లాయర్ యుగేందర్‌ను ఎమ్మెల్యే అనుచరులు మార్గమధ్యలో పట్టుకొని హత్యాయత్నం చేయడం ఆయన నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని, లేదంటే నియోజకవర్గంలో తిరుగకుండా అడ్డుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము వెంకన్న, పాల్వాయి సూరయ్య, సారగుండ్ల వీరయ్య, వెంకన్న, పాల్వాయి మధు, పాల్వాయి వెంకన్న, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు తగవు..

ఎమ్మార్పీఎస్ నాయకులపై ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వు స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి దళితులను అవమాన పరిచే విధంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. వీరి వెంట శిగ నసీర్‌గౌడ్, కృష్ణమూర్తి, నరేష్, విక్రం, యాదగిరి ఉన్నారు.

తుంగతుర్తి : తిరుమలగిరిలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దళితులను దూషించడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితులకు ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సర్పంచ్ మిట్టగడ్డుల అనోక్, ప్రవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

అర్వపల్లి : ఎమ్మార్పీఎస్ నాయకులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దళిత బహుజనులకు క్షమాపణ చెప్పాలని ఎంసీపీఐయూ డివిజన్ కార్యదర్శి ఈదురు వీరపాపయ్య డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరారు.

ప్రజల దృష్టిని మరల్చడానికే దశాబ్ది ఉత్సవాలు



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : దశాబ్ద కాలంగా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు అమలు చేయడంలో విఫలమైన కేసీఆర్ ఇప్పుడు ప్రజల దృష్టి మరల్చి తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే దశాబ్ది ఉత్సవాల పేరుతో హంగామా చేస్తున్నారని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లయ్య యాదవ్ విమర్శించారు. తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ దశాబ్ద కాలంలో రంగాల వారీగా సాధించిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ మొదలు కాళేశ్వరం వరకు అన్నింటిలో జరిగిన అవినీతిపై న్యాయ విచారణకు కేసీఆర్ ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బందన్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ గోపి, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీను నాయక్, సుమన్ నాయక్, సూర్యనారాయణ, యాకూబ్ రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి

పెన్‌పహాడ్ : గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి వైద్యసిబ్బందికి సూచించారు. శనివారం చీదెళ్ల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో జనారోగ్య సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో స్వచ్ఛత, పరిశుభ్రత, జీవనశైలి, వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని తగిన పరిష్కారాలు చూపాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి సంజయ్‌కుమార్, ఏఎన్ఎం రేణుక, మాధవి, సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి



మాట్లాడుతున్న పర్వతం శ్రీధర్‌కుమార్

భానుపురి : ప్రపంచ శాంతిని పెంచే హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ పర్వతం శ్రీధర్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భగవద్గీత మందిరంలో నిర్వహించిన బాలల ఆధ్యాత్మిక వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణ ద్వారానే సర్వ ధర్మ భావన, సహజీవనం, ప్రజాస్వామ్యం, ప్రపంచశాంతి వర్ధిల్లుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల కన్వీనర్ నాగవల్లి ప్రభాకర్, మొరిశెట్టి రామ్మూర్తి, నూక వెంకటేశం, కోటగిరి రాధాకృష్ణ, నాగవల్లి దశరథ, తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ప్రశాంతి, శ్రీలత, రూప, సంధ్యారాణి, విజయకృష్ణ, వెంకన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న కాట్ల వెంకన్న, తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : మండలపరిధిలోని రెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎస్టీమ్డ్ స్టూడెంట్స్ రిప్యూస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కాట్ల వెంకన్న శనివారం తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ చేతుల మీదుగా నోట్‌బుక్స్, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు బాగా చదవి మంచి పేరు ప్రతిష్ఠలు పొందాలని కోరారు. రెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలలో గ్రామస్తుల సహకారంతో 80 మంది విద్యార్థులకు 20రోజుల నుంచి సమ్మర్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు అబ్బయ్య, బర్పటి క్రాంతి కుమార్, సర్పంచ్ బర్పటి ఉపేందర్, ఎంపీటీసీ శ్రీలత శ్రవణ్‌కుమార్, మన్సూరలీ, శేషగిరిరావు, రాంపాక విజయ్‌కుమార్, విజయ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విప్లవోద్యమ నిర్మాణంలో కీలక వ్యక్తి జనార్దన్



అర్వపల్లి : సభలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

అర్వపల్లి : విప్లవోద్యమ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తి జలగం జనార్దన్ అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వక్కంతుల కోటేశ్వర్‌రావు అన్నారు. కొమ్మాల గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జలగం జనార్దన్ అలియాస్ జన్ను స్థూపకావిష్కరణ, రెండోవర్ధంతి సభ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం జనార్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, న్యాయవాది భద్రయ్య, డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, అరుణోదయ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. సైదులు, ఉదయగిరి, సంజీవ, వెంకట్‌రెడ్డి, పోలెబోయిన పెదలింగయ్య, బయ్యం లింగయ్య, నగేష్, వెంకన్న, ధర్మాజీ, సోమయ్య, వీరభద్రం, నర్సయ్య, డాక్టర్ బాసాని లక్ష్మయ్య, మల్లయ్య, పవన్, భరత్, వెంకటయ్య, సతీష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ

ఆత్మకూర్ (ఎస్) : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు జలగం జనార్దన్ (జన్ను సార్) స్మారక స్థూపకావిష్కరణ, రెండవ వర్ధంతి బహిరంగ సభ, గ్రంథాలయ ప్రారంభోత్సవంను విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ మండల నాయకుడు వెంకటకృష్ణ కోరారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఏపూర్‌లో జన్ను సార్ స్మారక స్థూపకావిష్కరణ, గ్రంథాలయ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. వర్ధంతి సభకు సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మదన్న, చలపతిరావు, టి. శ్రీనివాస్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, సామాజిక ఉద్యమకారిణి సంధ్య, వి. కోటేశ్వర్‌రావు హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పగిడి ఎల్లయ్య, మైబెల్లి పరమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల వేతనాలు పెంచాలి

నాగారం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు రోజు రూ.600 చొప్పున వేతనాన్ని చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు, సీపీఎం కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 చొప్పున చెల్లించి, పని దినాల సంఖ్యను 100 రోజుల నుంచి 200 రోజులకు పెంచాలన్నారు. ఆయనతో పాటు సీఐటీయూ మండల కార్యదర్శి గుడిపూరి వెంకటేశ్వర్లు, ఉపాధి కూలీలు అనూష, యాదమ్మ, మణెమ్మ, లింగయ్య, రామస్వామి, పద్మ, స్వరూప తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేటరూరల్ : గ్రామాల్లో పచ్చదనం, పారిశుద్ధ్యం మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా శనివారం కేటీ అన్నారం, కాసరబాద, ఎండ్లపల్లి గ్రామాల్లో వీధులు, మురుగు కాల్వలు శుభ్రం చేశారు. ఇమాంపేట గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు రోడ్ల వెంట పిచ్చి మొక్కలు తొలగించారు. అనంతరం కాసరబాద, ఎండ్లపల్లి గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ భిక్షం జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, సీడీపీఓ కిరణ్మయి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : మాట్లాడుతున్న ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి



అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్, అధికారులు



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్లులో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ పుష్ప



తిరుమలగిరిలోని 5వ వార్డులో పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ రజని

పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

అర్వపల్లి : ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను పురస్కరించుకొని గ్రామగ్రామాన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తహసీల్దార్ పి. యాదగిరిరెడ్డి కోరారు. శనివారం కాసర్లపహాడ్, పర్సాయపల్లి గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. వీధులు, మురుగుకాల్వలు, రోడ్లు శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేందర్ రావు, కార్యదర్శి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ కోరారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా శనివారం 5వ వార్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, ఖదీర్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ఆత్మకూర్ (ఎస్) : గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తహసీల్దార్ పుష్ప తెలిపారు. శనివారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు వీధులను శుభ్రం చేయాలన్నారు. వచ్చే వర్షాకాలంలో ప్రజలు అంటురోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా హబ్‌గా మారనున్న సూర్యాపేట



బాస్కెట్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పుట్టా కిషోర్

సూర్యాపేటటౌన్ : మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలో సూర్యాపేట క్రీడా హబ్‌గా మారనుందని మున్సిపల్ వైస్ చైర్మన్, బాస్కెట్ బాల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టా కిషోర్ అన్నారు. బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఆదేశానుసారం శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫరూక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 16 బాస్కెట్ బాల్ సెలక్షన్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సెలక్షన్లలో ఎంపికయ్యే క్రీడాకారులు ఈ నెల 25, 26, 27 తేదీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫరూక్ మాట్లాడారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన జట్లకు ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరాజ్, మంత్రి శ్రీను, ఇసాక్, అర్జున్, వినయ్ పాల్గొన్నారు.

ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

పెన్‌పహాడ్ : ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చెట్లముకుందాపురంలో సీపీఎం మండల అధ్యక్షుడు రణపంగ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సీనియర్ నాయకుడు కొండమీది గోపయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గోపయ్య పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు మిట్టగొడుగుల ముత్యాలు, చినపంగి నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, గుంజా వెంకటేశ్వర్లు, నందిగం సైదులు, అంజనపెల్లి పిచ్చమ్మ, బచ్చలకూర రాంబాబు, చినపంగి సోమన్న, జానయ్య పాల్గొన్నారు.

పట్టణాన్ని చెత్తరహితంగా మార్చుకోవాలి

సూర్యాపేట : పొడి చెత్తను వారానికి ఒకసారి విక్రయించి పట్టణాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. శనివారం పట్టణంలోని 25వ వార్డులో కౌన్సిలర్ ఆకుల కవిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేరీ లైఫ్ మేర స్వచ్ఛ సేహార్ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలు తమ ఇళ్లలోని పొడి చెత్తను పారేయకుండా వారానికి ఒకసారి మేరీ లైఫ్ మేర స్వచ్ఛ సేహార్ వారికి విక్రయించి కేజీకి 5 రూపాయలు చొప్పున లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, టీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, నాయకులు బైరు వెంకన్నముదిరాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కొనుగోలు సంస్థ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పొడిచెత్త కొనుగోలును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ